నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
19 జూన్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు







# లోపాల కనక.. వానొస్తే మునక..!!

- చినుకు రాలిందా రోడ్లన్నీ చిత్తడే
- వర్షం వస్తే చాలు గుంటూరు గుంటలూరే
- ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిలుస్తున్న నీరు
- నగరంలో అంతర్గత రహదారులన్నీ చిన్నా భిన్నం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చిన్నపాటి వర్షం పడిందంటే గుంటూరు నగరం చిత్తడి చిత్తడిగా మారుతోంది. డ్రైన్ల గుండా బయటకు పోవాల్సిన వర్షపు నీరు ఏకంగా రోడ్ల మీదకు చేరుతోంది. నగరంలో కల్వర్టులు సక్రమంగా లేవు.. కొన్నిచోట్ల రోడ్డు మార్జిన్లు డౌన్ గా ఉండటంతో. వర్షపు నీరు రోడ్లపై నిలిచి పాదచారుల. సహనాన్ని పరీక్షిస్తోంది. ఈ ఐదేళ్ల లో. రోడ్లపై నిర్లక్ష్యం చేయడం వల్ల నగరంలో అంతర్గత రోడ్లన్నీ అధికారుల పని తీరును వెక్కిరిస్తున్నాయి. ఈ గత నాలుగు సంవత్సరాల నుండి తీవ్రంగా ఉన్నా కార్పొరేషన్ పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇక ప్రభుత్వ కార్యాలయాలు ఉండే ప్రాంగణాల్లో కూడా వర్షపు నీరు నిలిచి స్థానికంగా విధులు నిర్వర్తించే ఉద్యోగులు కూడా ఇబ్బందుల పాలవుతున్నారు. వర్షం పడితే నగరంలో ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీంతో ట్రాక్ కష్టాలు ఎక్కువవుతున్నాయి. గుంటూరు నగరంలో కొద్దిపాటి వర్షం కురిసినా. రోడ్లన్నీ ఈ సమయంలో పాదచారులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్ని ఎక్కడికక్కడే కురుస్తున్న వర్షాల వల్ల పలు ప్రాంతాలు జలమయ మవుతున్నాయి. జనాభా (కోర్ ఏరియా) ఉండే ప్రాంతాల్లో కాల్వలు, కల్వర్టులు నిర్మించకుండా నిర్లక్ష్యం వహించిన ఫలితంగా నగరాన్ని వర్షపు నీరు ముంచెత్తుతోంది.. ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ప్రాంతాలు వర్షానికి చెరువుల్లా మారుతున్నాయి. ఈ పరిస్థితి చూస్తే నగరాన్ని ఏలే కార్యాలయాలా? చెరువులా? అనే అనుమానం కలుగుతోంది.

**రోడ్లపై మోకాలి లోతు నీటితో అవస్థలు**

గుంటూరు నగరంలో

మిగతా 3వ పేజీలో





## డిప్యూటీ సీఎం పవన్‌కు అమరావతిలో ఘనస్వాగతం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

అమరావతిలో అడుగుపెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంగళవారం రాజధాని ప్రాంత రైతుల నుంచి ఘన స్వాగతం లభించింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వద్దకు వాహనశ్రేణి చేరుకోగానే భారీ గజమాలతో పవన్‌ను సత్కరించారు. వెంకటపాలెం నుంచి మందడం వరకు దారి

మిగతా 3వ పేజీలో


## రారెత్తిస్తున్న టమాటా ధర

### రైతు బజార్ల ద్వారా విక్రయించాలని మార్కెటింగ్‌శాఖ నిర్ణయం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన టమాటా ధరలపై మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. రిటైల్ మార్కెట్‌లో కిలో టమాటా ధర రూ.55 నుంచి రూ.65 పలుకుతుండగా.. రైతు బజారులో కిలో రూ.54 ఉందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల్లో టమాటా సాగు లేకపోవడం, చిత్తూరు జిల్లాలో మాత్రమే ఉత్పత్తి కారణంగా డిమాండ్ పెరిగినట్టు వెల్లడించారు. వర్షాల ప్రభావంతోనూ ధర పెరిగినట్టు అంచనా వేస్తున్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా చిత్తూరు జిల్లాలోని మార్కెట్ల నుంచి టమాటా కొనుగోలు చేసి.. రైతు

మిగతా 3వ పేజీలో



# కన్నుల పండుగగా శ్రీ కోదండరామస్వామి వారి కళ్యాణం







వినుకొండ, మేజర్‌న్యూస్: ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిన్న సాయంత్రం కోదండ రామస్వామి వారి యొక్క కళ్యాణం భక్త సందోహం మధ్య వేద పండితుల మంత్రోచ్చారణతో అంగరంగ వైభవంగా జరిగింది. వినుకొండ పుర ప్రజలు సుఖశాంతులతో ఉండాలనే సంకల్పంతో వివిధ రకాల పూలతో విద్యుత్తులైట్లతోనూ అలంకరించిన వేదికపై స్వామివారి ఉత్సవ విగ్రహాలకు 15 జంటలు పీటలపై కూర్చుని ఈ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వైఖానస ఆగమ ఆచార్యులు నారాయణ శశాంక్, జయచందు, మోహన్‌కృష్ణ యాగ్నికులుగా, ఆలయ ప్రధానఅర్చకులు నారాయణం రామ్మోహన్ పర్యవేక్షణలో అత్యంత శోభాయమానంగా జరిగిన కళ్యాణోత్సవాల్లో అనేకమంది పట్టణ ప్రముఖులు, మహిళలు, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని భక్తి పారవశ్యానికి లోనయ్యారు. తదుపరి భక్తులందరికీ కళ్యాణ అక్షింతలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీసభ్యులు శ్రీ భాగవ తల రవికుమార్, గజవల్లి నాగకుమార్‌లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో శ్రీకోదండరామస్వామి వారి ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లే విధంగా భక్తుల సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఈకార్యక్రమాలను విజయవంతం చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమ్మో ఇంత రేటా

## రైతు బజారులో దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: మార్కెట్‌లో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ఏది కొందామన్నా వామ్మో ఇంత రేటా.. అని కంగుతినాల్సి వస్తున్నది. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే రైతు బజార్లో సైతం సామాన్య ప్రజలకు అందుబాటులో కూరగాయల ధరలు లేవని అంటున్నారు. ఒకవైపు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో సామాన్యులు అల్లాడిపోతుంటే మరోవైపుతో ఈకూరగాయలు ధరలు పెంపుతో హడలిపోతున్నారు. వందరూపాయలకు ఒక్క కేజీ కూరగాయలు కూడా రాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుబజారులలో ప్రజలకు అందుబాటులో ఉండవలసిన కూరగాయల ధరలు ప్రైవేట్ మార్కెట్‌లకు ధీటుగా ధరలను అడ్డగోలుగా పెంచుకుంటున్నారని విమర్శిస్తున్నారు. రైతు బజారులో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ధరలు అడ్డు అదుపు లేకుండా పెంచుతున్నారని,కొన్ని చోట్ల కురగాయల రేట్లు తెలిపే పట్టికలు కూడా ఉందని పరిస్థితి ఉందని వాపోతున్నారు. సత్తెనపల్లి రైతు బజార్లో కూరగాయల రేట్లు బయట ప్రైవేటు మార్కెట్ రెట్లతో ఏమాత్రం తీసి పోకుండా పోటీ పడుతున్నాయి.టమాటా ప్రైవేట్ మార్కెట్లో రూ.60 ఉంటే రైతు బజార్లో రూ.70అమ్మటం గమనార్హం. ఇక రూ.బీన్స్200, క్యాప్సికం 100, బీరకాయ 70, క్యారెట్60, చామదుంప 60, వంకాయ 50, దోస 50, దొండ 50, బీట్రూట్ 50, కీర దోస 50, క్యాబేజీ50, బంగాళదుంప 45, బెండకాయలు 40 రూపాయలు పలుకుతున్నాయి.మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి ధరలు తగ్గింపు విషయంలో చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# బీసీల పార్టీ అంటే తెలుగుదేశంపార్టీ అని నిరూపించిన చంద్రబాబు



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో తెలుగుదేశం పార్టీ స్థాపించిన దగ్గర నుండి నేటి వరకు నాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో గాని ప్రస్తుత నవ్యాంధ్రలో గాని యాదవులకు ప్రత్యేకమైన గుర్తింపు నీ ఇచ్చారు. అలాగే రాజ్యాధికారం ఒక తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో పార్టీలో ఉన్నప్పటికీ యాదవుల ఎన్నికల వరకే వాడుకొని పక్కన పడేస్తాయి కానీ తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ యాదవులను గుర్తిస్తూ వారికి సరైన గౌరవాన్ని ఇస్తూ అనేక రకాల పదవులు వారిని కూర్చోబెడుతుంది దానిలో భాగంగా నేడు మూడు మంత్రి పదవులు రాష్ట్ర పార్టీ అధ్యక్షుల పదవి యాదవులకు ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉంది యాదవులకు సరైన గుర్తింపు ఇచ్చి మంత్రి పదవులు ఇచ్చి అలాగే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు యాదవ్‌ని నియమించినందుకు చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు రాష్ట్రంలో ఉన్న యాదవులు కూడా తెలుగుదేశం పార్టీ ఇస్తున్న గౌరవాన్ని గుర్తించే విధంగా అందరం తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుతో సంబరాలు

## పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళ మాధవి




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రద్దు చేసినందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో అడ్వకెట్లు, స్టాంప్ రైటర్లు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం గుంటూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ల్యాండ్ టైటిల్‌యాక్ట్ రద్దు చేసినందుకు గళ్ళా మాధవి ఆధ్వర్యంలో థాంక్యూ సియం సార్ పేరుతో కృతజ్ఞతాభి కార్యక్రమం నిర్వహించారు. జగన్ రెడ్డి తెచ్చిన టైటిల్ యాక్ట్ జీఓలను, పట్టాదారు పాస్ పుస్తకం పై జగన్ రెడ్డి ఫోటోలతో ఉన్న ప్రతులను చించివేసి తమ నిరసనను తెలిపారు.

ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు అనేక రకాలుగా నష్టాలు, ఇబ్బందులు కలిగే విధంగా భూ హక్కుల చట్టం అమలు చేసేందుకు గత ప్రభుత్వం ప్రయత్నం చేసినదని, ఆ యొక్క చట్టం వలన రైతులకు, ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బందులు ఉంటాయన్న విషయాన్ని ప్రతిపక్షంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ వలన రైతులు, ప్రజలు ఇబ్బందులు పడతారని గుర్తించి, ఎన్నికల ప్రచారంలో భాగంగా మేం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారంలోకి రాగానే చెప్పిన హామీ ప్రకారంగా ఆ చట్టాన్ని రద్దు చేయడం నిజంగా అభిలాష నియమన్నారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్, జిడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, టీడీపీ రైతు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, రాళ్లబండి రామరాజు, రాజీవ్ ఆనంద్, కట్టా కాళిదాస్, ఓర్సు శ్రీను, బోడాల అశోక్ కుమార్,సింహాద్రి కనకాచారి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం, తల్లి బిడ్డ మరణం





విజయపురిసౌత్, మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో ప్రసవంలో తల్లి, బిడ్డ ఇద్దరు మరణించారు. వివరాల్లోకి వెళితే విజయపురి సౌత్ లోని మత్స్యకారుల కులానికి చెందిన కారే.పావని వయస్సు 21 సంవత్సరాలు భర్త కారే అప్పలరాజు మొదటిసారిగా గర్భం ధరించి ఇదే హాస్పటల్లో ప్రతినెల డాక్టర్ దగ్గర చెకప్ చేపించుకుంటూ నెలలు నిండగా సోమవారం రాత్రి 8 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బంది కాన్పు నొప్పులు రావట్లేదని ఉదయం 5 గంటల దాకా హాస్పిటల్‌లోనే ఉంచారు. తెల్లవారుజామున ఐదు గంటలకు ఆపరేషన్ గదిలోకి తీసుకుపోయారు ఆయన సరే నొప్పులు రాలేదు కాన్పు నొప్పులు రావడానికి ప్రథమ చికిత్స చేశారు. తల్లి కుటుంబ సభ్యులు కాన్పు కాకపోతే మేము ప్రైవేట్ హాస్పిటల్ తీసుకెళ్తామని మమ్మల్ని పంపించమని అడగగా వైద్య సిబ్బంది ఏమి పర్వాలేదు కాన్పు అవుతుంది మీరు తొందరపడద్దని కాలయాపన చేశారు. ఉదయం 10 గంటలకు గంటల తర్వాత డ్యూటీ డాక్టర్ హాస్పిటల్ కి వచ్చారు. కుటుంబ సభ్యులు డాక్టర్ను సంప్రదించగా ఏమి పర్వాలేదు డ్రీ డెలివరీ అవుతుంది. అని చెప్పారు అప్పటికి కుటుంబ సభ్యులు మా బిడ్డను అప్పగిస్తే ప్రైవేట్ హాస్పిటల్కు తీసుకుపోయి ఆపరేషన్ చేయించుకుంటామని అడగగా అవసరం లేదు నేను జాగ్రత్తగా చూసుకుంటాము అని చెప్పారు. మధ్యాహ్నం ఒంటిగంటకు డ్యూటీ డాక్టర్ భోజనానికి వెళ్లిపోయి మళ్లీ రాలేదు హాస్పిటల్లో ఉన్న వైద్య సిబ్బంది డెలివరీ చేయగా ప్రసవంలో మగ పిల్లవాడు మరణించాడు కొద్దిసేపటికి ఆ వార్త తెలుసుకున్న తల్లి బీపీ డౌన్ అయిపోయి పలుచబడిపోయి సీరియస్ కండిషన్ కి రాగా 108 అంబులెన్స్ కి ఫోన్ చేశారు అంబులెన్స్ సాయంత్రం ఐదు గంటలకు వచ్చింది అప్పటికే కొనఊపిరితో కొట్టకుంటున్న తల్లి అంబులెన్స్ లో మాచర్ల తీసుకువెళ్లారు అక్కడ పరీక్షించిన డాక్టర్ ఇక్కడకు తీసుకొని రావడానికి 40 నిమిషాలకు ముందే మరణించింది అని చెప్పారు ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులందరూ కన్నీరు మున్నీరుగా విలపించారు హాస్పటల్ సిబ్బంది మాకు అన్యాయం చేశారని డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే తల్లి బిడ్డను కోల్పోయామని ఆందోళన చేశారు ఈ విషయం తెలుసుకున్న విజయపురి సౌత్ ఎస్సై. పట్టాభి రామయ్య మాచర్ల రూరల్ సి.ఐ కె సురేష్ సంఘటన స్థలానికి వచ్చి కుటుంబ సభ్యులను ఆందోళన సద్దుమణిచి కేసు నమోదు చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు అన్నారు.

# చేసిన తప్పులను విస్మరించి ఈవిఎంలపై పడకండి

## జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత ఐదు సంవత్సరాల కాలంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన 100కు పైగా తప్పులను విస్మరించి ఎన్నికల ఓటమిలో ఇ.వి.యం ల పాత్ర ఉందని అనుమానం వ్యక్తం చేయటం ఆశ్చర్యకరంగా ఉందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పేపర్ బ్యాలెట్‌లను ఉపయోగిస్తున్నారని, మనదేశంలో ఈవిఎంలను వినియోగించటం ఆపి, పేపర్ బ్యాలెట్ లను వినియోగిస్తే, ప్రజాస్వామ్యం వికసిస్తుందని ఎన్నికల ఓటమి తర్వాత వైయస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొనటం విడ్డూరంగా ఉందన్నారు. సుపరిపాలన, అభివృద్ధి, ఉపాధి కల్పన లాంటి సమస్యలను పక్కనపెట్టి 2.70 లక్షల కోట్లు నగదు బదిలీ చేయడం ద్వారా ఎన్నికలలో విజయం సాధిస్తామనే నమ్మకాన్ని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వమ్ము చేసి దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు గుణపాఠం నేర్పినారన్నారు. 100 కోట్లకు పైగా ఓటర్లు ఉన్న భారతదేశంలో ఈ వి యంలు పారదర్శక ఎన్నికలకు అవకాశం ఇస్తుందని, అతి తక్కువ ఖర్చుతో ఎన్నికల నిర్వహణ జరుగుతుందని, పోలింగ్ బూత్ ఆక్రమణ, రిగ్గింగులకు ఆస్కారం లేకుండా ఎన్నికల ఫలితాలు త్వరగా అందించడానికి తోడ్పడే ఈవిఎంలను తిరస్కరించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరటం సహేతుకం కాదన్నారు. గత 25 సంవత్సరాల నుండి ఓడిపోయిన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ తప్పులను సరి చేసుకోకుండా ఈవిఎంల ట్యాపరింగ్ వలన ఎన్నికలలో ఓడిపోయామని ఓటర్లలో నమ్మకాన్ని కలిగిస్తునాయన్నారు. 1977లో మొదటిసారిగా భారత ప్రభుత్వ సంస్థ అయిన ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇ వి యంను రూపొందించిందని, 1989లో పార్లమెంట్ 1951 ప్రాతినిధ్య చట్టానికి సవరణ తేవడం ద్వారా భారతదేశ ఎన్నికలలో ఈవిఎంల వాడకానికి మార్గం సుగమ మైందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఈవిఎం అనుసంధానంగా ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్ ను (వి వి ప్యాట్) చేయటం వలన ఓటర్ కు, రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ఈవిఎంలపై నమ్మకం, విశ్వాసం పెరిగిందన్నారు. వి వి ప్యాట్ ద్వారా ఓటరు వేసిన గుర్తు స్క్రీన్ పై ఏడు సెకండ్లు కనపడి స్లిప్ గా వివి ప్యాంట్ బాక్స్‌లో భద్రంగా ఉంటుందన్నారు. 2004 నుండి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో లోక్ సభ, శాసనసభ ఎన్నికలలో వివి ప్యాట్ లలో



అనుసంధానం చేసిన ఈవిఎంలతో ఎన్నికలు జరుగుతున్నాయని వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఇంటర్నెట్, ఎలక్ట్రిసిటీతో సంబంధం లేకుండా కేవలం బ్యాటరీతో అమలవుతున్న ఈవిఎంలను ట్యాపరింగ్ చేయటం సాధ్యం కాదని లక్ష్మణ రెడ్డి పేర్కొన్నారు. జన చైతన్య వేదిక అధ్యక్షులుగా వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి సుప్రీంకోర్టులో ఈవిఎంలపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన సందర్భంలో సుప్రీంకోర్టు తమ తీర్పుతో అన్ని ఇ వి యంలకు వివి ప్యాట్లను అనుసంధానం చేయమని ఆదేశాలు ఇచ్చిందని భారతీయ ఎన్నికల సంఘం ఆ ఆదేశాలను దేశవ్యాప్తంగా ఎన్నికలలో అమలు చేయడం ద్వారా, ఎన్నికలలో నమ్మకాన్ని, విశ్వాసాన్ని, పారదర్శకతను చూపిందని ఇప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకుని తాము చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని కోరారు. రాజకీయ పార్టీ మనుగడ పార్టీ సభ్యత్వం, కమిటీల ఏర్పాట్లు ,నిరంతర సమీక్షలు ప్రజా–సమస్యలపై అవగాహన అవసరం అని ఇలాంటి ఏవి లేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మనుగడ సాధ్యం కాదన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కు అమరావతిలో ఘనస్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

పొడవునా పూలు చల్లుతూ నీరాజనాలు పలికారు. రాజధాని రైతులు, ప్రజలు, అభిమానులకు అభివాదం చేస్తూ జనసేనాని ముందుకు సాగారు. అనంతరం పవన్ వెలగపూడి సచివాలయానికి చేరుకున్నారు. తొలిసారి సచివాలయానికి వచ్చిన ఆయనకు ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.

**సీఎం చంద్రబాబుతో పవన్ భేటీ..**

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంగళవారం పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌ను పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి రాగా.. పెద్ద ఎత్తున ఉద్యోగులు, అభిమానులు గుమిగూడటంతో ఛాంబర్‌ల పరిశీలనకు పవన్ వెళ్లలేకపోయారు. బుధవారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# లోపాలు కనక... వానొస్తే మునక..!

(మొదటి పేజీ తరువాయి)

తరచూ కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి.. అధిక జనాభా (కోర్ ఏరియా) ఉండే ప్రాంతాల్లో కాల్వలు, కల్వర్టులు నిర్మించకుండా నిర్లక్ష్యం వహించిన ఫలితంగా నగరాన్ని వర్షపు నీరు ముంచెత్తింది. అవసరం ఉన్న చోట కాల్వల నిర్మాణం చేపట్టకుండా జనావాసాలు లేని ప్రాంతాల్లో వాటిని నిర్మించడానికి యంత్రాంగం ఆసక్తి చూపుతోంది. సాక్షాత్తు నగరాన్ని ఏలే కార్యాలయాన్నే వర్షపు నీరు ముంచెత్తడం చూస్తే యంత్రాంగం ఎంత బాధ్యతారాహిత్యంగా ఉందో అర్థమవుతుంది. గుంటూరు నగరంలో మార్కెట్ సెంటర్ నిత్యం జనంతోకిటకిటలాడుతోం ఇక్కడే కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఉంది. ఇది నగరాన్ని ఏలే కార్యాలయం. ఇటీవల కొద్దిగా కొద్దిపాటి వర్షానికే నడక దారి పూర్తిగా మునిగిపోయింది. దీన్ని వర్షపు నీరు ముంచెత్తింది. కొద్దిపాటి వర్షానికే ఆవరణ అంతటా నీళ్లు చేరి ఇలా చెరువును తలపించింది. ప్రతి ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి కనిపిస్తూ ఉంటుంది.. ఉద్యోగులకు చెందిన వాహనాలు ఆ నీళ్లలో నుంచి బయటకు తీసుకురావడానికి నానా అవస్థలు పడుతున్నారు.. కార్యాలయంలోనే నీళ్లు నిలబడడం చూసి స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుని పక్కుల నవ్వుతున్నారు. ముందు యంత్రాంగం ఉండే కార్యాలయాన్ని బాగు చేసుకోలేని వాళ్లు నగరాన్ని ఏం ఉద్ధరిస్తారని ప్రశ్నిస్తున్నారు. నీళ్లు నిలబడడం ఇవ్వాళ కొత్త కాదు. గత మూడేళ్ల నుంచి ఇదే పరిస్థితి. అంతర్గతంగా మురుగు నీటి కాల్వలను పునరుద్ధరించుకుంటే నీళ్లు నిల్వకుండా చూడొచ్చు. గడిచిన దశాబ్ద కాలంలో నీళ్లు ఎప్పుడూ నగరపాలిక కార్యాలయంలోకి రాలేదని చెబుతున్నారు. కార్యాలయం నిర్వహణకు ప్రత్యేకంగా ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉంటారు. వివిధ పనుల నిమిత్తం వేల మంది కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పించడం విస్మరించి రూ.కోట్లు వెచ్చించి కౌన్సిల్, కాన్ఫరెన్స్ హాళ్లు నిర్మించడం అధికారుల తీరుగా మారింది. కార్యాలయంలోకి నీళ్లు రాకుండా డ్రైనేజీ కాల్వల్లో పూడికలు తీసి అవసరమైన చోట కల్వర్టులు నిర్మిస్తే చుక్క నీరు నిలవదు.

**గార్డెన్స్ వైపు ఎటు చూసినా నీళ్లే**

బృందావన్ గార్డెన్స్ సెంటర్. ఇబ్బందిగా ఉంటుంది.ఇక్కడ ఎటు చూసినా నీళ్లే నిలబడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి ఇదే పరిస్థితి. ఇక్కడా నగరపాలక సంస్థ సర్కిల్ కార్యాలయం ఉంది. దీనిలో ప్రత్యేకంగా ఇంజినీరింగ్ విభాగం ఒకటి ఉంది. వర్షం వచ్చిన ప్రతిసారి ఇక్కడ నీళ్లు నిలబడడం కార్యాలయంలో ఉండే అధికారులు చూస్తున్నారు తప్పిస్తే పరిష్కారం మాత్రం చూపడం లేదు. హనుమయ్య కంపెనీ, రాజేంద్రనగర్ వైపు నుంచి వచ్చే నీళ్లు అయ్యప్పస్వామి గుడి వద్ద కల్వర్టులో కలిసి అక్కడ నుంచి ఎన్జీరంగా బొమ్మ వెనుక వైపు గుండా డాల్ఫిన్ హోటల్ మీదుగా పాటిబండ్ల సీతారామయ్య స్కూల్ వద్ద పీకలవాగులోకి కలవాలి. కానీ అయ్యప్పస్వామి గుడి వద్ద ఉన్న కల్వర్టు ఒకటి మూడేళ్ల క్రితం యూజీడీ పనుల్లో భాగంగా ధ్వంసమైంది. దాని పునరుద్ధరణకు రూ.10లక్షలు ఖర్చుపెడితే చాలు. ఆ చిన్న పనిని చేయకుండా ఇంజినీరింగ్ అధికారులు ఆ ప్రాంత వాసులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ఇక్కడ కల్వర్టు నిర్మిస్తే చుక్క నీరు నిలవదని నగరపాలికలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన విశ్రాంత ఇంజినీర్ ఒకరు చెప్పారు. ఇది ఉమెన్స్ కళాశాల రహదారి. మోకాలి లోతులో నీరు నిలిచింది. సెయింట్ జోసఫ్ కళాశాల వరకు రోడ్డు పొడవునా నీళ్లు నిలబడడంతో రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. ఈ ప్రాంతంలో ఉన్న కల్వర్టులు బ్రిటీష్ కాలం నాటివి. అవి పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో ఏ కొద్దిపాటి వర్షం వచ్చినా నీరు రోడ్డుపై నిలిచిపోతుంది. ఇక్కడి నీరు ఉల్ఫాహాల్ గ్రౌండ్ దాటి మార్కెట్ సెంటర్, పాత విజయకృష్ణ హోటల్ రోడ్‌లో నుంచి ఇసుక వాగులో కలవాలి. కల్వర్టులు సరిగా లేనందున నీరు సాఫీగా పారడం లేదు. కాల్వల్లో పూడికలు తీసి నూతన కల్వర్టులు నిర్మిస్తేనే సమస్య పరిష్కారమవుతుంది. ఈ చిత్రంలో చూస్తున్నది గాంధీ పార్కు ఏరియా రోడ్డు. గందరగోళంగా ఉంటుంది.ఇక్కడా సరసు భారీ వర్షాలకు మోకాలి లోతు నీళ్లు అప్పుడప్పుడు నిలుస్తాయి. పక్కనే ఉన్న. ఈ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తిష్ఠ వేశాయి. ఇది నగరంలో అత్యంత కీలకమైన ప్రధాన రహదారి. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగానే ఉంటుంది. అయినా అక్కడ ఆక్రమణలు లేకుండా చేయడంలో నగరపాలక యంత్రాంగం వైఫల్యం చెందడంపై విమర్శలు వస్తున్నాయి. ఆక్రమణలు తొలగించి క్రమం తప్పకుండా కాల్వల్లో పూడికలు తీస్తే ఇక్కడ చుక్కనీరు ఆగదు. నేరుగా పట్నంబజార్‌లో ఉన్న శివాజీ బొమ్మ వద్ద ప్రధాన డ్రెయిన్‌లోకి నీరు కలుస్తుంది. ఆక్రమణలు తొలగించడానికి నగరపాలిక మీనమేషాలు లెక్కించడంతో వర్షం వచ్చిన ప్రతిసారి ఇక్కడ నీళ్లు నిలబడుతున్నాయి.

# హోప్ విన్ హాస్పిటల్ ఓపిని ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




గుంటూరు తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు భారయిమామ్ పంజా మసీదు సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెూప్ విన్ హాస్పిటల్స్ వారి ఓపీడి క్లినిక్ నూతన బ్రాంచిను మంగళవారం గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా, నూతనమైన వైద్య సేవలను అందిస్తూ హెూప్ విన్ హాస్పిటల్స్ పేరుతో ఓపీడి క్లినిక్ ప్రారంభించడం, కేవలం 10 రూపాయలకే అవుట్ పేషెంట్స్‌కి ట్రీట్మెంట్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం హర్షణీయమన్నారు. ఈ ప్రాంత ప్రజలు హెూప్ విన్ హాస్పిటల్ వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. మరి ముఖ్యంగా పేద ప్రజలు మహిళలు,చిన్న పిల్లలు, వృద్ధులకు అనేక రకమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. డాక్టర్ నసీరుద్దీన్, డాక్టర్. షమా సుల్తానా ఈ క్లినిక్‌ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసినందుకు వారిద్దరికి మనస్ఫూర్తిగా హృదయపూర్వక ధన్యవాదాలు, మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్లు చిష్టి, మీరావాలి, వార్డు ప్రెసిడెంట్ రఫీ, అన్వర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వయోజనుల క్షయ టీకా మందు ను వేసేందుకు ఇంటింటికి తిరుగుతున్న ఆశ వర్కర్లు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** క్షయ టీకా ముందును వేసేందుకు ఆశా వర్కర్లు మంగళవారం నాయి బ్రాహ్మణ కాలనీలోని ఇంటింటికి తిరిగి టీకా యొక్క విశిష్టతను తెలియజేస్తున్నారు. 60 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఈ వ్యాక్సిన్ను వేయించుకోవచ్చని గత ఐదు సంవత్సరాల్లో. టిబి వచ్చి తగ్గిపోయిన వాళ్ళు టీబీరోగులతో సన్నిహిత సంబంధాలు కలవారు, పొగ త్రాగేవారు షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు ,బిఎంఐ శరీర ద్రవ్యరాశి. సూచిక 18 కన్నా తక్కువగా ఉండేవాళ్లు టీకాను వేసుకునేందుకు అర్హులని ఆశ వర్కర్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో విమల, స్వరూప సుకుమారి, మాలతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందే బాలచంద్రమౌళి ,గౌరవ అధ్యక్షులు వంకదార సుబ్బారావు, సహాధ్యక్షులు, గుంటూరు పూర్ణ ప్రసాద్ ఉపాధ్యక్షులు దమ్ము ఆశీర్వాదమ్మ, బొల్లంపల్లి బుజ్జి పుట్టగుంట శ్రీనివాసరావు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తా నని మంత్రి హామీ ఇచ్చినట్లు చంద్రమౌళి తెలిపారు .

## ఠారెత్తిస్తున్న టమాటా ధర

(మొదటి పేజీ తరువాయి)

బజార్లలో విక్రయించాలని నిర్ణయించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లోని మార్కెట్ల నుంచి దాదాపు 30 టన్నుల టమాటా కొనుగోలు చేసి గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని రైతు బజార్ల ద్వారా కొనుగోలు ధరలకే విక్రయించనున్నట్టు చెప్పారు. టమాటా కొనుగోళ్ల కోసం ప్రతి జిల్లా అధికారి ఆధీనంలో రూ.5లక్షలతో రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేసినట్టు మార్కెటింగ్ శాఖ సీఈవో తెలిపారు.

## వ్యవసాయ రంగ అభివృద్ధిలో మోదీ ప్రభుత్వ పాత్ర అద్భుతం

**కిసాన్ యోజన 17వ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన పెమ్మసాని**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



'దేశంలో రైతుల ఆదాయం రెట్టింపు చేయడంలో, వ్యవసాయాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రధాన భూమిక పోషిస్తున్నారు.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా పీఎం కిసాన్ యోజన 17వ విడత నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ కార్యక్రమానికి అనుసంధానంగా సంబంధిత కేంద్ర మంత్రుల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమాలు పలు ప్రాంతాల్లో మంగళవారం జరిగాయి. అందులో భాగంగా లక్నోలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని గారు అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న కిసాన్ యోజన నిధులను ఆయన తన చేతుల మీదుగా జారీ చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ దేశ ప్రజల కలలను నిజం చేయడంలో మోడీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. మోడీ చేతుల మీదుగా విడుదలైన కిసాన్ యోజన పథకానికి చెందిన ప్రస్తుత విడతలోని రూ. 20 వేల కోట్లు దేశంలోని 9 కోట్ల 26 లక్షల మంది రైతులకు, వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయన్నారు. భారత రైతుల అభివృద్ధే లక్ష్యంగా గత ఐదేళ్ల నుంచి బడ్జెట్ లో ఐదు రెట్లు కేటాయింపులను భారత ప్రభుత్వం పెంచిందన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో రాణించిన మహిళలకు ప్రోత్సాహకాల కింద పలువురు లఖ్ పతి దీదీ లకు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు సంబంధిత శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

## సిపిఎస్ పై ప్రభుత్వం పునః సమీక్ష చేయాలి

**ఏపీజీఈఏగుంటూరు జిల్లా అధ్యక్షులు : చాంద్ భాషా**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా మంగళవారం. పత్రికా ప్రకటన విడుదల చేసినారు. ఈ సందర్భంగా చాంద్ బాషా మాట్లాడుతూ రాబోవు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ జిపిఎస్ బిల్లు రద్దు పై పునరాలోచన చేసి, ఉద్యోగుల ప్రయోజనాలకు కాపాడాలని సిపిఎస్ ను రద్దు చేయాల్సిందిగా ఆయనప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ /జిపిఎస్ ను రద్దుచేసి ఉద్యోగులకు ప్రయోజనకరమైన ఓపిఎస్ ను పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగస్తులు కోరి, మెచ్చి తెచ్చుకున్న ఈ ప్రభుత్వంలోనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని ఉద్యోగులు ఆశాభావంతో ఉన్నారని ఆయన అన్నారు. కావున ప్రభుత్వం ఓపియస్ ను పునరుద్ధరించి ఉద్యోగుల పక్షపాతిగా నిలవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు చాంద్ భాషా జిల్లా కార్యదర్శి కె వి ఎస్ శివారెడ్డి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు కార్యదర్శి పెద్ద రత్తయ్య, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రా దేవి, రోజా రాణి, రమణి, జిల్లా ఉపాధ్యక్షులు పద్మాజా, నీలిమా, నగరశాఖ ఉపాధ్యక్షులు లీలా బాయి, రాధాకృష్ణ, తాడికొండ, తాలూకా యూనిట్ అధ్యక్షులు సుబ్బారావు, లక్ష్మీనారాయణ, రత్తయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయించింది. వాటితోపాటుగా కేజీబీవీలు, ఏపీ మోడల్ స్కూల్స్, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు సైతం ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయనుంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో 1,08,619 మంది, ద్వితీయ సంవత్సరంలో 92,134 మంది విద్యార్థులకు ప్రభుత్వ నిర్ణయంతో లబ్ధి చేకూరనుంది. ఈ పథకానికి నోడల్ అధికారిగా సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లను తెలుగు అకాడమీ నుంచి సరఫరా చేయించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న పుస్తకాల స్టాక్‌ను పంపిణీ చేయాల్సిందిగా ఆదేశాలు వెలువరించింది. పంపిణీలో లోటు ఉంటే తక్షణం పుస్తకాల ముద్రణకు అనుమతిచ్చేలా చూడాలని సమగ్ర శిక్ష డైరెక్టర్‌కు సూచించింది. జులై 15 నాటికి విద్యార్థులందరికీ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

## వీవీఐటిలో 'రెవిట్ ఆర్కిటెక్చర్"పై అధ్యాపకులకు శిక్షణ




**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ, సాంకేతిక విద్యా మరియు శిక్షణామండలి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలకు చెందిన సీమన్స్ సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ నందు ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులకు" రెవిట్ ఆర్కిటెక్చర్" నందు వారం రోజులపాటు నిర్వహించనున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా మరియు శిక్షణామండలి సెక్రటరీ కె.వీ రమణబాబు జాయింట్ సెక్రటరీ జి.వి.వి. సత్యన్నారాయణ మూర్తి, వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వపాలిటెక్నిక్ సివిల్ విభాగం అధ్యాపకులకు రెవిట్ ఆర్కిటెక్చర్, బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్, డాక్యుమెంటేషన్, రెండరింగ్ మరియు విజువలైజేషన్ తదితర సాంకేతిక అంశాలలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా మరియు శిక్షణామండలి సెక్రటరీ కె.వీ రమణబాబు మాట్లడుతూ అధ్యాపకులు నిత్యం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు అందించాలని అన్నారు. అధ్యాపకుల శిక్షణ కొరకు వివిఐటి కళాశాలలోని సీమన్స్ సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ నందు పూర్తిస్థాయి సాంకేతిక వనరులు అందుబాటులో ఉండటం వలన ఈ కేంద్రంను ఎంపిక చేసినట్లు తెలిపారు. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వపాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపయోగకరమైన ఇటువంటి కార్యక్రమం వివిఐటిలో జరగటం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి, ఎన్.ఐ.టీ. టీ.టీ.ఆర్, చెన్నై ప్రొఫెసర్ ఆర్.శాంతకుమార్, వివిఐటి అడ్మిన్ డీన్ డాక్టర్ ఎన్. కుమారస్వామీ, డైరెక్టర్ డాక్టర్ రావెల నవీన్ తదితరులు పాల్గొన్నారు.







## హజరత్ బాజీ షహీద్ దర్గా వద్ద ఆక్రమణల తొలగింపు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న హజరత్ సయ్యద్ బాజీ బాబా దర్గా వద్ద దర్గా కార్యాలయానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను మంగళవారం వర్క్ బోర్డ్ పంచాయతీ రెవిన్యూ పోలీస్ అధికారులు సంయుక్తంగా తొలగించారు దర్గాకు వెళ్లే దారిలో దర్గా ఆఫీస్ ఎదురుగా పెదకాకాని గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ జాకీర్ హుస్సేన్ కు చెందిన కూలింగ్ షాపును జెసిబి సహాయంతో కూల్చివేశారు వర్క్ బోర్డ్ అధికారుల అనుమతులు లేకుండా వర్క్ బోర్డు దర్గా కార్యాలయం పక్కనే రూము నిర్మించి టెంట్ హౌస్ నడుపుతుండటంతో ఆ టెంట్ హౌస్‌ను వర్క్ బోర్డ్ అధికారులు స్వాధీనపరచుకొని సీలు వేశారు.

## దివ్యాంగుల పెన్షన్ పెంపుతో హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం



**పొన్నూరు మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీల్లో భాగంగా దివ్యాంగుల పెన్షన్లను 3, 000 నుండి 6 వేలకు పెంచటానికి హర్షిస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక నేతాజీ నగర్ నాగేంద్ర స్వామి పుట్ట వద్ద ఏర్పాటుచేసిన ఉమ్మడి కూటమి పార్టీల నాయకుల చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు కొన్ని మాధవి అధ్యక్షతన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, , ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, వీహెచ్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ,పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెదేపా సీనియర్ నాయకులు మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన పేర్కొన్నారు. దాన్ని నారా చంద్రబాబు నాయుడు మరింత పెంచుతూ వారి వారిని ఆదుకున్నారన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లి మాధవి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల లో భాగంగా 3000 గా ఉన్న వికలాంగుల పెన్షన్ను 6000 రూపాయలు పెంచడం ద్వారా దివ్యాంగులను ఆదుకున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆమె పేర్కొన్నారు. వికలాంగులు జీవితాంతం వారి రుణాన్ని మర్చిపోరని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి పొన్నూరు నియోజకవర్గ కన్వీనర్ చిట్టినేని సుబ్బారావు మహిళా అధ్యక్షురాలు కే వెంకటరమణ జనసేన నాయకులు జిల్లా సెక్రెటరీ దేశం శెట్టి సూర్య టిడిపి నాయకులు గొట్టిపాటి లక్ష్మణ్ మామిడి నాగరాజు చిలకా విజయ్ సిపిఐ ఎంఎల్ నాయకుడు కోగంటి రామకృష్ణ విహెచ్పిఎస్ చేబ్రోలు మహిళా అధ్యక్షురాలు నవమణి బాలరాజు బషీద్ బాబా అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# యరపతినేనికి బ్రహ్మరథం పట్టిన టిడిపి, జనసేన నాయకులు





**-భారీగా హాజరైన కూటమి నేతలు, కార్యకర్తలు మహిళలు**
**-గజమాలలు, మంగళహారతులతో ఘనస్వాగతం**

దాచేపల్లి మేజర్‌న్యూస్: గురజాల నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో ఆల్ టైం రికార్డ్ సృష్టించిన, పల్నాటి రథసారథి డైనమిక్ లీడర్ గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు దాచేపల్లి మండల తెలుగుదేశంపార్టీ, జనసేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు మంగళవారం పెద్దఎత్తున మూడు గజమాలలతో భారీగా ఘనస్వాగతం పలికారు. ముందుగా వీర్ల అంకమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం బంగ్లా సెంటర్ వరకు భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహిం చడం జరిగింది. గడ్డపై భారీ మెజారిటీతో విజయం సాధించి మొట్టమొదటిసారిగా గురజాలకు గురజాలకు వస్తున్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకి కూటమి నేతలు బ్రహ్మరథం పట్టారు. వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా మంగళవారం యరపతినేనికి ఘన స్వాగతం పలికారు. మహిళలు వీరతులకం దిద్దుతూ ,డీజే చప్పులు, బాణసంచా కాల్పులతో మోత మోగించారు. ప్రజల ఆప్యాయత, ఆదరాభిమానాలకు యరపతినేని మురిసి పోయారు. అనంతరం ఆర్ అండ్ బి బంగ్లాలో నందు పార్టీ గెలుపుకై కృషి చేసిన ప్రతి కార్యకర్తను పలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఎమ్మెల్సి జంగా కృష్ణమూర్తి, మండల కన్వీనర్ బెల్లంకొండ బద్రి, అక్కినపల్లి బాలయ్య, డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, నర్రా పుల్లయ్య, గొల్ల నారాయణ, నెల్లూరి రామకోటయ్య, వేముల తిరుమల కుమార్, పగడాల భాస్కరరావు, జనసేన నాయకులు అంబటి మల్లీ, చింతపల్లి హసన్ అహ్మద్, చిలుముల దుర్గారావు , చికెన్ జానీ భాష, నాయబ్ అబ్దుల్లా, తోట వెంకటేశ్వర్లు, మామిడి చంద్రశేఖర రావు, వేముల వినోద్ రెడ్డి, రుద్రాల అచ్చారావు , కూరాకుల నాగేశ్వరరావు, జక్కిశెట్టి పున్నారావు, మండలంలోని వివిధ హెూదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# గంజాయి తాగిన అమ్మిన కఠిన చర్యలు తప్పవు:జిల్లా ఎస్పీ




పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గార్గ్ చిలకలురిపేట్ టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ ని మంగళవారం సందర్శించారు.అనంతరం పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ గురించి మరియు సిబ్బంది యొక్క వెల్ఫేర్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎలక్షన్ సంబంధించిన కేసులలో అరెస్టు కావలసిన ముద్దాయిలను వెంటనే అరెస్టు చెయ్యాలని అరెస్టు అయిన ముద్దాయిలకు గురించి ఎవరికైతే రౌడీషీట్స్ ఓపెన్ చేయాలో ప్రపోజల్స్ వెంటనే పంపాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్స్ మరియు సిబ్బంది మండలంలో ఉన్నటువంటి మహిళా పోలీస్ సిబ్బందితో కోఆర్డినేట్ అయ్యి గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ పోలీస్ యొక్క ఇమేజ్ పెంచాలని అన్నారు. అదే విధంగా చిలకలూరిపేట టౌన్ లో ఉన్నటువంటి ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సదరు సమస్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకొని ట్రాఫిక్ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గంజాయి తాగేవాళ్ళని సహించమని ఆ కేసులన్నీ పరిశీలించి గంజాయి విక్రయించిన మరియు తాగిన వారిపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. అనంతరం చిలకలూరిపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విజిట్ చేసి, 2004లో మావోయిస్టుల చేతిలో వీరమరణం పొందిన సిఐ ఆర్ ప్రసాదు మరియు సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించారు.

# త్రాగునీరుకి ఇబ్బందులు లేకుండా చేస్తా :ఎమ్మెల్యే



నరసరావుపేట మేజర్‌న్యూస్: నకరికల్లు మండలం లోని మంచినీటి చెరువును అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద బాబు నియోజక వర్గ ప్రజలకు శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నట్లు ఎమ్మెల్యే అరవింద బాబు పేర్కొన్నారు.ఈ మేరకు నకరికల్లు మండలం నకరికల్లు,శాంతినగర్ వద్దనున్న మంచినీటి చెరువులను అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని పరిష్కరించే వరకు తప్పకుండా శ్రమిస్తానన్నారు.అధికారులు కూడా ఈ విషయంలో చిత్తశుద్ధితో పని చేయాల న్నారు.గత పాలకుల నిర్లక్ష్యం,దోపిడీ కారణంగా ప్రజలు గుక్కెడు మంచినీటి కోసం కూడా అవస్థలు పడాల్సి వచ్చిందన్నారు.కానీ ఎమ్మెల్యేగా నా నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత నా పై ఉందని,చిరకాలంగా అపరిస్కృతంగా నిలిచిపోయిన తాగునీటి సమస్యను పరిష్కరించి చూపుతానని ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవింద బాబు అన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రవి చంద్ర రెడ్డి, డీ ఈ శ్రీనివాస్ రావు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## కర్లకుంటలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ




నరసరావుపేట మేజర్‌న్యూస్: తెలుగు దేశం కూటమి అభ్యర్థిగా నరసరావు పేట నియోజకవర్గం నుంచి శాసన సభ్యునిగా ఎన్నికయ్యాన ఎమ్మెల్యే అరవిందబాబు పోటీ చేసి విజయం సాధించడంతో రొంపిచర్ల మండలం కర్లకుంట గ్రామంలో పార్టీ శ్రేణులు సోమవారం రాత్రి విజయోత్సవర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ డీజేలతో యువత కేరింతలు కొడుతుండగా గ్రామంలోని ప్రధాన కాలనీల్లో ఊరేగింపు చేశారు.

## సేవా కార్యక్రమాల్ని అందరూ ప్రోత్సహించాలి



గురజాల, మేజర్‌న్యూస్: సేవా కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించాలని గుండా నరసింహ రావు అన్నారు. గురజాల శ్రీ పాటి పాటమ్మ అమ్మ వారి దేవాలయంలో వచ్చు భక్తులకు, వృద్ధులకు, అనాధలకు, యాచకులకు, స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడు తుంది. ఫౌండేషన్ యొక్క సేవా కార్యక్రమాలకు అభినందిస్తూ గురజాల పట్టణానికి చెందినటువంటి లక్ష్మీ నరసింహ సెల్ పాయింట్ అధినేత గుండా నరసింహారావు కుమారుడి జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందించారు. వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం ఉపాధ్యక్షులు బండి రవి, స్మైల్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి ఆంజనేయ చౌదరిని కలిసిన ఎమ్మెల్యే అరవింద బాబు



నరసరావుపేట మేజర్‌న్యూస్:తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ పి.పి పంగులూరి ఆంజనేయ చౌదరిని నరసరా వుపేట ఎమ్మెల్యే అరవిందబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో తాజా రాజకీయ పరిస్థితులపై కూలంకషం గా చర్చించారు. రెండు దశా బ్దాల తర్వాత నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సామాన్యులకు ప్రజాస్వామ్యాన్ని పరిచయం చేయాల్సిన బాధ్యత తెలుగుదేశంపార్టీపై ఉందని ఆంజనేయ చౌదరి సూచించారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందించే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే డా॥చదలవాడ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కపిలవాయ విజయ కుమార్, వేల్పుల సింహాద్రి యాదవ్, లాయర్ చిన్నప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

## General Agreement on Tariffs and Trade (GATT)

**సుంకాలు మరియు వ్యాపారంపై సాధారణ ఒప్పందం (గాట్)**

**GATT అంటే ఏమిటి? :**

GATT అనగా టారిఫ్‌లు మరియు వాణిజ్యంపై సాధారణ ఒప్పందం. అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి తాత్కాలిక ఒప్పందంగా 1947లో రూపొందించబడింది.

**GATT ఎందుకు సృష్టించబడినది? :**

ప్రపంచ వాణిజ్యాన్ని నియంత్రించడానికి GATT జనవరి 1, 1948 నుండి తన విధులను నిర్వహిస్తోంది. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత వాణిజ్య సుంకాలు, కోటాలు మరియు సబ్సిడీలను తగ్గించడం లేదా తొలగించడం ద్వారా ఆర్థిక పునరుద్ధరణను పెంచడానికి ఇది సృష్టించబడింది.

**GATT చరిత్ర :**

ప్రపంచంలో 1930దశకంలో ఏర్పడిన మహా మాంద్యం సమయంలో అనేక దేశాల్లో అంతర్జాతీయ వ్యాపారం ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థల రక్షణకోసం రకరకాల దిగుమతి సుంకాలను విధించారు. ఫలితంగా అంతర్జాతీయ వ్యాపారం వేగంగా తగ్గింది.

మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేసాయి. ఈ పరిస్థితిని చక్కదిద్ది ప్రపంచ దేశాల మధ్య సరళీకరణతో కూడుకున్న ప్రపంచ వ్యాపారం ఉండాలని అంతర్జాతీయ వర్తకానికి సుహృద్భావ వాతావరణం నెలకొల్పాలని అగ్రదేశాలు తలచాయి. 1944లో బ్రెటెన్ ఉడ్స్‌లో జరిగిన సమా వేశం ఇందుకు తార్కాణం. ఈ ఆశయ సాధన కోసం ఐఎమ్‌ఎఫ్, ఐబిఆర్‌డి, ఐటిఓ వంటి సంస్థలను నెలకొల్పారు. ఐఎమ్‌ఎఫ్ మరియు ఐబిఆర్‌డి సంస్థల స్థాపన బ్రెటన్ ఉడ్స్‌లో జరగడం వలన ఈ రెండు సంస్థలను బ్రెటన్ వుడ్స్ కవలలు అంటారు.

1947-48 మధ్య కాలంలో క్యూబాలోని హవానా నగరంలో జరిగిన యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ & ఎంప్లాయ్‌మెంట్‌లో GATT మొదటిసారిగా చర్చించబడింది. అక్కడే అంతర్జాతీయ వాణిజ్యసంస్థ(ఐటిఓ)ను సృష్టించే ఆలోచన ప్రతిపాదించబడినది.

ఐటిఓను ఏర్పాటు చేసి 53 దేశాలు ఒప్పందంపై సంతకాలు చేసాయి. కానీ అమెరికా హవానా చార్టర్‌ను ఒప్పుకోలేదు. ఫలితంగా ఐటిఓ అమలులోనికి రాలేదు. అదే సమయంలో జెనీవాలో 1947, అక్టోబరు 30న 23 దేశాలు సుంకాలకి, వ్యాపార రాయితీలకి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేసాయి. ఫలితంగా సుంకాలు, వ్యాపారంపై సాధారణ ఒప్పందం GATT ఏర్పడింది. జనవరి 1, 1948 నుండి డిసెంబర్ 31, 1994 వరకు అమలు చేయబడింది. జనవరి 1, 1995 నుండి గాట్ స్థానంలో ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఓ ఏర్పడింది. GATT అనేది అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం. ఇది 1947లో భారత్‌తో సహా 23 దేశాలచే సంతకం చేయ బడింది మరియు జనవరి 1, 1948 నుండి అమలులోకి వచ్చింది. ఇది 8రౌండ్ల చర్చల ద్వారా శుద్ధి చేయబడింది. చివరకు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) ఏర్పాటుకు దారితీసింది. డబ్ల్యుటిఓ జనవరి 1, 1995న GATT స్థానంలో ఏర్పడింది.

GATT వస్తువుల వ్యాపారంపై దృష్టి సారించింది. సభ్యదేశాల మధ్య సుంకాలను తగ్గించడం మరియు కోటాలను తొలగించడం ద్వారా వాణిజ్యాన్ని సరళీ కరించడం దీని లక్ష్యం.

GATT ద్వారా జరిపిన వివిధ చర్చల ఫలితంగా పారిశ్రామిక వస్తువులపై సగటు సుంకాలను 40% నుండి (1947) 5% (1993)కి తగ్గించడం జరిగింది. ఇది ఆర్థిక ప్రపంచీకరణకు తొలి అడుగు.

GATT అనేది పశ్చిమ సైనిక కూటమి అయిన నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్(నాటో) కంటే ఒక సంవత్సరం ముందే స్థాపించబడినది. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత కొద్ది కాలానికే ప్రారంభమైన ప్రచ్ఛన్నయుద్ధంలో GATT ముఖ్యమైన పాత్ర పోషించింది.

బహుపాక్షిక ఒప్పందాల ద్వారా వాణిజ్యాన్ని సరళీ కరించడం ద్వారా యుఎస్ నేతృత్వంలోని పెట్టుబడిదారీ పశ్చిమ దేశాలకు తన ప్రభావాన్ని విస్తరించడానికి ఇది సహాయపడింది.

**GATT సభ్యులు :**

GATT అమలులోకి రాకముందే 1947లో జెనీవా లో 23 దేశాలు సంతకం చేసాయి. వాటి వివరాలు కింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| 1. ఆస్ట్రేలియా | 2. బెల్జియం |
| 3. బ్రెజిల్ | 4. బర్మా |
| 5. కెనడా | 6. సిలోన్ (శ్రీలంక) |
| 7. చిలి | 8. చైనా |
| 9. క్యూబా | 10. చెకోస్లోవేకియా |
| 11. ఫ్రాన్స్ | 12. భారతదేశం |
| 13. లెబనాన్ | 14. లక్సెంబర్గ్ |
| 15. నెదర్లాండ్స్ | 16. న్యూజిలాండ్ |
| 17. నార్వే | 18. పాకిస్తాన్ |
| 19. దక్షిణ రొడేషియా | 20. సిరియా |
| 21. దక్షిణ ఆఫ్రికా | 22. యునైటెడ్ కింగ్‌డమ్ |
| 23. అమెరికా సంయుక్త రాష్ట్రాలు | |

గాట్‌పై సంతకం చేసిన ప్రభుత్వాలను అధికారికంగా గాట్ కాంట్రాక్ట్ పార్టీలు అని పిలుస్తారు. 1994నాటికి 128 దేశాలు గాట్‌పై సంతకాలు చేసాయి. గాట్ ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉంది. గాట్‌నే రిచ్‌మెన్ క్లబ్ అని కూడా పిలుస్తారు.

**GATT సమావేశాలు :**

1947 నుండి 1993 వరకు ఎనిమిదిసార్లు గాట్ సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. మొదటిరౌండ్ 1947 జెనీవాలో జరిగింది. 23 దేశాలు పాల్గొన్నాయి. GATT స్థాపనకు దారితీసిన రౌండే మొదటి రౌండ్.

2. రెండవ రౌండ్ 1949లో ఫ్రాన్స్‌లోని అన్నెసీలో జరిగింది. 34దేశాలు పాల్గొన్నాయి.

3. మూడవరౌండ్ టార్క్వే 1950-51లో, నాల్గవరౌండ్ జెనీవా 1956లో, 5వ రౌండ్ 1960-61లో జెనీవాలో జరిగింది. దీనినే డిల్లాన్ రౌండ్ అంటారు. 6వ రౌండ్ (కెన్నెడీ రౌండ్) 1964-67 జెనీవాలో 7వ రౌండ్ (టోక్యో రౌండ్) 1973-79 జెనీవాలో జరిగింది.

4. 8వ రౌండ్ 20 సెప్టెంబరు 1986న ఉరుగ్వేలోని ఉంటాడెల్ ఎస్టే లో ప్రారంభమైనది. మరియు 15 ఏప్రిల్ 1994న మొరాకోలోని మర్రకేష్‌లో అధికారికంగా ముగిసింది. 123 దేశాలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి.

మొదటి ఆరు సమావేశాల్లో సుంకాల తగ్గింపుపై చర్చించడం జరిగింది ఏడవ సమావేశం సుంకేతర అంశాలపై చర్చించింది. ఎనిమిదవ సమావేశం గత సమావేశాల కంటే పూర్తిగా భిన్నమైనది. దీనిలో అనేక కొత్త అంశాలు పరిశీలనకు వచ్చాయి. ఈ సమావేశాన్నే ఉరుగ్వే రౌండ్ అని అంటారు. ఈ సమావేశంలోనే ప్రపంచ వర్తక సంస్థ (డబ్ల్యుటిఓ) స్థాపనకు శ్రీకారం చుట్టబడింది.

**డంకెల్ ప్రతిపాదనలు :** ఉరుగ్వే రౌండ్ 20 సెప్టెంబరు 1986లో ప్రారంభమైనది. ఈ సమావేశంలో సభ్యదేశాల మధ్య తలెత్తిన వివిధ రకాల అభిప్రాయాలను క్రోడీక రించి, అప్పటి గాట్ డైరెక్టర్ జనరల్ ఆర్థర్ డంకెల్ ఒక విస్తృతమైన డాక్యుమెంట్‌ను రూపొందించారు. దీనినే డంకెల్ ప్రతిపాదనలు అంటారు.

**డంకెల్ ప్రతిపాదనలో పొందుపరచిన కొన్ని ముఖ్యమైన అంశాలు:** సుంకాలు, సుంకేతర అంశాలు, వస్త్ర పరి శ్రమ, వ్యవసాయం, సబ్సిడీలు, బహుళవర్తక ఒప్పందాలు, వ్యాపార సంబంధిత మేథో సంపత్తి హక్కులు, వర్తక సేవల్లో సాధారణ ఒప్పందం మొదలైనవి.

**ప్రపంచ వర్తక సంస్థ (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్-డబ్ల్యుటిఓ) :** 15, ఏప్రిల్ 1994లో మొరాకో దేశంలోని మర్రకేష్ నగరంలో భారతదేశంతో సహా 117 గ్యాట్ సభ్యదేశాలు డంకెల్ ప్రతిపాదనలను ఆమోదిస్తూ డబ్ల్యు.టి.ఓ.ను ఏర్పాటు చేయాలని సూచించాయి. జనవరి 1, 1995లో భారత్‌తో సహా 128 సభ్యదేశాలతో.

ఉరుగ్వే సమావేశంలో ఒప్పందం చేసుకున్న మొత్తం అంశాలు 14. వీటిని ప్రతి సభ్యదేశం తప్పకుండా ఒప్పుకొని పాటించాల్సి ఉంటుంది. మొదటి భాగంలో ఈ క్రింది 14 అంశాలను చేర్చారు. అవి

1. సుంకాలు 2. సుంకేతర చర్యలు
3. భౌగోళిక ఉత్పత్తులు
4. జాతీయ వనరుల ఆధారిత వస్తువులు
5. జౌళి, వస్త్రాలు
6. వ్యవసాయం
7. రక్షించే అంశాలు
8. సబ్సిడీలు
9. గాట్ యొక్క ప్రకరణలు
10. తగాదాల పరిష్కారం
11. బహుళ వ్యాపార ఒప్పందాల నిర్వహణ
12. మేథో సంపత్తి హక్కులు
13. వ్యాపార సంబంధిత పెట్టుబడి కొలమానాలు
14. గాట్ విధులు

రెండవ భాగంలో సేవారంగంలో వ్యాపారాన్ని ప్రవేశపెట్టి పైన తెల్పిన 14 అంశాలను 7 అంశాలుగా పునర్‌వర్గీకరించారు. అవి

1. మార్కెట్ అవకాశాలు
2. వ్యవసాయం
3. టెక్స్‌టైల్స్
4. వ్యాపార సంబంధిత మేథాసంపత్తి హక్కులు
5. వ్యాపార సంబంధిత పెట్టుబడి కొలమానాలు
6. సేవల వ్యాపారం
7. సంస్థాపరమైన అంశాలు

ప్రపంచ వర్తక సంస్థ (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్-డబ్ల్యు.టి.ఓ.) - 15, ఏప్రిల్ 1994లో మొరాకో దేశంలోని మర్రకేష్ నగరంలో భారతదేశంతో సహా 117 గ్యాట్ సభ్యదేశాలు డంకెల్ ప్రతిపాదనలను ఆమోదిస్తూ డబ్ల్యు.టి.ఓ.ను ఏర్పాటు చేయాలని సూచించాయి.

భారతదేశం ఈ ఒప్పందంపై ఏప్రిల్ 15, 1994న సంతకం చేసింది.

జనవరి 1, 1995లో భారత్‌తో సహా 128 సభ్యదేశాలతో డబ్ల్యుటిఓ ఆవిర్భవించింది. డబ్ల్యుటిఓ ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉన్నది.

డబ్ల్యుటిఓ నిబంధనలు శాశ్వతమైన రూపంలో సంపూర్ణంగా ఉండే ఒక చట్టబద్ధమైన మరియు అధికారిక సంస్థ.

2009 నాటికి 153దేశాలు డబ్ల్యుటిఓ సభ్య దేశాలుగా ఉన్నాయి. 14 జులై 2016లో 163వ దేశంగా లైబీరియా, 29 జులై 2016న 164వ సభ్యదేశంగా ఆఫ్ఘనిస్తాన్ చేరినవి. 26 ఫిబ్రవరి 2024న అబుదాబిలో జరిగిన 13వ మంత్రివర్గ సమావేశంలో కొమురోస్ మరియు తైమూర్ లెస్టే 165వ సభ్యులుగా ఆమోదించబడ్డాయి.

**లక్ష్యాలు :**

1. సభ్యదేశాల్లో జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు వ్యాపారాన్ని నిజ ఆదాయాన్ని అధికం చేయడం, ప్రపంచ వనరులను అభిలషణీయంగా వాడడం.
2. బహుసాధక వాణిజ్య వ్యవస్థను అభివృద్ధి చేయడం.
3. టారిఫ్ మరియు నాన్ టారిఫ్ ప్రతిబంధకాలను తొలగించడం.
4. అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలలో వివక్షతలను తొలగించడం.
5. వాణిజ్య విధానాలు, పర్యావరణ విధానాలు మరియు సుస్థిర అభివృద్ధి మధ్య సమన్వయం చేయడం.
6. నిర్ణయం తీసుకునే పద్ధతుల స్పష్టతను మెరుగు పరచడం, వాణిజ్య వివాదాలను పరిష్కరించడం.

**డబ్ల్యుటిఓ-విధులు:**

డబ్ల్యుటిఓ విధానాలు వివక్షరహితం, పరస్పరం అమలుచేయదగిన కట్టుబాట్లు, పారదర్శకత మరియు భద్రత విలువలు అనే ఐదు సూత్రాలపై నిర్మించబడ్డాయి.

1. ప్రపంచదేశాల మధ్య స్వేచ్ఛగా వర్తక వ్యవహారాలు జరిగేలా చూడడం.
2. బహుళ వ్యాపార ఒప్పందాలు, ద్వైపాక్షిక ఒప్పందాలు, సంస్థ ఆశయాలు, పరిపాలన మొదలైనవాటి అమలు కోసం సౌకర్యాలను కల్పించడం.
3. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక సహాయం మరియు శిక్షణ అందించడం.
4. బహుళ వ్యాపార చర్చలకు వేదికగా పనిచేయడం.
5. వర్తక ఒప్పంద తగాదాల పరిష్కారానికి కృషి చేయడం.
6. ప్రపంచ ఆర్థిక విధానాల రూపకల్పనలో ప్రపంచ బ్యాంకుకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి మరియు వాటి అను బంధ సంస్థలకు డబ్ల్యుటిఓ సహకరిస్తుంది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

తీర్పు 2024

# పార్లమెంట్ ఎన్నికలు-ప్రధానాంశాలు

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల క్రతువు ముగిసింది. దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు మొత్తం 7 దశలలో ఎన్నికలు జరిగాయి. అధికార బీజేపీ కూటమి 292 సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి 234 సీట్లు సాధించగా మిగిలిన పార్టీలు 17 సీట్లు సాధించాయి. 2014, 2019 ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఈ సారి మళ్లీ అధికారంతో హాట్రిక్ సాధించింది. ఎన్నికల ప్రక్రియలో ముఖ్య వివరాలు తెలుసుకుందాం..

- లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో సీఈసీ రాజీవ్ కుమార్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు రాష్ట్రపతిని కలిసి 18వ లోక్‌సభకు ఎన్నికైన ఎంపీల వివరాలను సమర్పించారు.
- లోక్‌సభ ఎన్నికలు మొత్తం 7 దశలలో జరిగాయి. తొలి ఆరు దశలలో వరుసగా 66.14, 66.71, 65.68, 69.16, 62.2, 63.36 శాతాల పోలింగ్ నమోదైంది. ఏడవ దశలో 62 శాతం పోలింగ్ నమోదైంది.
- ప్రధాని సరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గం సమావేశమై.. జూన్ 16 వరకు గడువు ఉన్న ఈ లోక్‌సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకొని రాష్ట్రపతికి సిఫార్సు చేసింది. ఈ సిఫార్సుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో 17వ లోక్‌సభ రద్దయ్యింది.

**ఎంపీలపై క్రిమినల్ కేసులు**

- లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నికైన 543 మంది ఎంపీల్లో.. సుమారు 46 శాతం మందిపై అంటే దాదాపు 251 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు నమోదు అయి ఉన్నాయి. దీంట్లో 27 మంది దోషులుగా ఉన్నారని. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) సంస్థ తెలిపింది. 2014లో 185 మంది, 2004లో 125 మంది, 2009లో 162 మంది, తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ పార్టీలో 94 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 99 సీట్లు గెలిచిన కాంగ్రెస్‌లో 49 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఏడీఆర్ తెలిపింది. 37 సీట్లు గెలిచిన ఎస్పీలో 21 మందిపై క్రిమినల్ ఆరోపణలు ఉన్నాయి.

**తొలిసారి 280 మంది ఎంపీలుగా ఎన్నిక**

- 2024 ఎన్నికల్లో తొలిసారి 280 మంది ఎంపీలుగా ఎన్నికయ్యారు. 2019లో ఆ సంఖ్య 267గా ఉంది.

**స్వతంత్ర అభ్యర్థుల ప్రాబల్యం తగ్గుతోంది**

- పార్లమెంట్‌లో స్వతంత్ర అభ్యర్థుల ప్రాబల్యం ఏడాదికేడాది తగ్గుతూ వస్తోంది. ఈ ఎన్నికల్లో కేవలం ఏడుగురు మాత్రమే గెలిచారు.

**78 మంది మహిళా అభ్యర్థులు...**

- 2024 లోక్‌సభ ఎన్నికల్లో 797 మంది మహిళలు పోటీ చేశారు. 73 మంది గెలుపొందారు. 2019లో 78 మంది మహిళా అభ్యర్థులు గెలు పొందారు.

**ఎక్కువ మెజారిటీ**

- ఇండోర్‌లో శంకర్‌లల్వానికి 11.75 లక్షల ఓట్లు మెజారిటీ లభించింది.
- అసోంలో దుబ్రి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రకిబుల్ హుస్సేన్ 10.12 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

**తక్కువ మెజారిటీ**

- మహారాష్ట్రలోని ముంబయి నార్త్‌వెస్ట్ లోక్‌సభ స్థానం నుంచి 48 ఓట్ల తేడాతో ఏక్‌నాథ్ షిండే వర్గానికి



చెందిన రవీంద్ర దత్తారామ్ విజయం సాధించారు.

**93శాతం మంది కోటీశ్వరులే....**

- సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల్లో 93శాతం మంది కోటీశ్వరులేనని 'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్' (ఏడీఆర్) తెలిపింది. గత ఎంపీల్లో 475 మంది మిలియనీర్లు ఉండగా, వీరి సంఖ్య ఈసారి 504కు పెరిగిందని వెల్లడించింది. ధనిక ఎంపీల్లో గుంటూరు టీడీపీ అభ్యర్థి చంద్రశేఖర్ పెమ్మసాని రూ.5,705 కోట్లతో మొదటి స్థానంలో ఉండగా, చేవెళ్ల బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి రూ.4,568 కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారని తెలిపింది.

**ఓట్ల శాతం-సీట్ల సంఖ్య మధ్య తేడా...**

- తాజా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థాయిలో సీట్లను సాధించలేకపోయింది. 2019లో 303 సీట్లు సాధించిన ఈ పార్టీ ఈసారి 240 సీట్ల వద్దనే ఆగిపోయింది. అంటే గతంలో కన్నా 63 సీట్లు తగ్గాయి. అయితే ఓట్లపరంగా చూస్తే ఈ తేడా చాలా స్వల్పంగా ఉన్నది. 2019 ఎన్నికల్లో బీజేపీ 37.7 శాతం ఓట్లు పొందగా, ఈసారి 36.56 శాతం ఓట్లు సాధించింది. అంటే కేవలం 1.20 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి.
- దక్షిణాదిన ఆ పార్టీ ఓటింగ్ శాతాన్ని పెంచుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సీట్లు పెరగలేదు. ఉదాహరణకు తమిళనాడులో ఓట్ల శాతం 10 శాతానికి పెరిగినా, ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.

**ఇద్దరు నేరస్తులు జైలు నుంచి గెలుపు...**

- జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా నుంచి ఉగ్ర నిధుల కేసు నిందితుడు ఇంజినీర్ రషీద్ లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందాడు. జమ్ము కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లాపై 2లక్షల 41వేల 42ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగరేశాడు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న అభియోగాలపై 2019 ఆగస్టులో రషీద్‌ను అరెస్ట్ చేశారు. తాజా ఎన్నికల్లో బారాముల్లా స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఏకంగా మాజీ సీఎంనే ఓడించాడు.
- పంజాబ్‌లోలోని ఖదూర్ సాహిబ్ లోక్‌సభ స్థానం నుంచి వేర్పాటువాది అమృతపాల్ సింగ్ గెలుపొందారు. ప్రస్తుతం అసోంలోని దిబ్రూగఢ్ జైలులో ఉన్న ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. కాంగ్రెస్ అభ్యర్థి కుల్బీర్ సింగ్ జీరాపై లక్షా 97వేల 120ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అమృత్‌సర్ జిల్లా అజ్‌నాలా పోలీసులపై దాడి కేసులో 'వారిస్ పంజాబ్ దే' నాయకుడు, వేర్పాటువాది అమృత్‌పాల్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది. జాతీయ భద్రతా చట్టం కింద 2023 ఏప్రిల్‌లో పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి అస్సాంలోని దిబ్రూగఢ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు.

**25 సంవత్సరాలకే గెలుపు...**


- బీహార్‌లోని సమస్తీపూర్ నియోజకవర్గం నుండి శాంభవి చౌదరి లోక్‌జనశక్తి పార్టీ నుండి 25 సంవత్సరాలకే లోక్‌సభకు ఎన్నికయ్యారు.

**నోటాకు రెండు లక్షల ఓట్లు...**


- మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గంలో నోటాకు 2,18,674 ఓట్లు పోలయ్యాయి.

**అంచనా తప్పిన ఎగ్జిట్ పోల్స్**

- దేశవ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఎన్డీయేకే అధికారం దక్కుతుందని, బీజేపీ కూటమి 350కిపైగా స్థానాల్లో విజయం సాధించి మళ్లీ మూడోసారి అధికారం చేపడతుందని జోస్యం చెప్పాయి. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ను మించి బీజేపీ సీట్లు గెల్చుకుంటుందని, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లో బీజేపీ తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంటుందని చెప్పిన జోస్యాలు అంచనా తప్పాయి.




జూన్ 9న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రధాన మంత్రితోపాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి చోటు దక్కింది. తెలంగాణ నుంచి జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ (కరీంనగర్ ఎంపీ), ఆంధ్రప్రదేశ్ నుంచి కింజరపు రాంమోహన్ నాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్ (తెలుగుదేశం), బీజేపీ నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మ కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.




## ఆంధ్రప్రదేశ్‌లో ఏకపక్ష తీర్పు...

- ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు. తెలుగుదేశం బీజేపి, జెనసేన కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. 2019లో 151 స్థానాలతో అఖండ విజయం సాధించిన వైసిపి 11 స్థానాలకు పరిమితమైంది. బహుశ విపక్ష కూటమి సైతం తాము ఇంత భారీ మెజారిటీతో గెలుస్తామని ఊహించి ఉండకపోవచ్చు.
- నాయకత్వ నియంతృత్వ పోకడలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వం పట్ల వ్యతిరేకత, ఈ వ్యతిరేక ఓటు చీలకుండా ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడడం, చంద్రబాబు ఈ ఎన్నికలను జీవన్మరణ సమస్యగా తీసుకొని పోరాడటం, ప్రభుత్వోద్యోగులలో వ్యతిరేకత తదితర కారణాలు ఈ ఫలితాలను ప్రభావితం చేసాయని చెప్పవచ్చు.
- కేవలం సంక్షేమ పథకాలే ఓట్లు రాల్చవని గతంలో తెలంగాణ ఎన్నికల ఫలితాలు చెపితే, ఏ.పి.లో అదే సంగతి మరోమారు నిరూపితమైంది.
- కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద జూన్ 12, ఉదయం 11 గంటల 27 నిమిషాలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

**ఏపీ ఎన్నికల ఫలితాలు**

| పార్టీ | సంవత్సరం - సీట్లు 2024 | 2019 |
|---|---|---|
| టీ.డి.పి | 135 | 23 |
| జనసేన | 21 | 1 |
| బిజెపి | 8 | 0 |
| వైసిపి | 11 | 151 |





# టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తల కష్టం మరువలేనిది

**గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో శాసనసభ్యురాలిగా తన గెలుపు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తల చేసిన కృషి మరువలేనిదని గుంటూరు పశ్చిమ నియో జకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గోర్లవారిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్డీయే కూటమి ముఖ్యనేతలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ నియోజక వర్గంలో తానూ 51000వేలు పై చిలుకు మెజారిటీతో గెలిచాను అని అంటే ప్రజలు నన్ను ఇంతలా ఆదరిం చారు అంటే దాని వెనుక టీడీపీ,జనసేన,బీజేపీ నేతల కష్టం ఎంతో దాగి ఉందని, ఎన్నికల ప్రచారంలో అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా, ఇబ్బందులను ఎదురుకొని, పోలింగ్ రోజు అశాంతిని సృష్టించి ఎన్నికల్లో గెలవాలి అనుకున్న వైకాపా కుట్రలను, భగ్నం చేసి నన్ను ఎన్డీయే కూటమి నేతలు విజయ తీరాలకు చేర్చారని,దీనిని తానూ ఎప్పటికి మరువబోనని, కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించుకొని,వారికి సముచిత స్థానం కల్పిస్తానని, ప్రజలు తన మీద నమ్మకంతో గెలిపించారని వారికి సుపరిపాలన అందించటం కోసం తనకు ఎన్డీయే కూటమి నేతలు సహాయ,సహకారాలు అందించాలని గళ్ళా మాధవి కోరారు. టీడీపీ,బీజేపీ, జనసేన ముఖ్య నేతలు మాట్లాడుతూ... గళ్ళా మాధవి ఉన్నత విద్యావంతురాలు అని, ప్రజాసమస్యల పై ఆమెకు అవగాహన ఉందని, ప్రజలకు మంచి చేస్తారన్న నమ్మకం తమకు ఉందని, భవిష్యత్తులో కూడా తమ సహాయ సహకారాలు గళ్ళా మాధవి ఉంటాయని వారు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గాదె వెంకటేశ్వరావు, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, వనమా నరేంద్ర, తిరుపతి రావు, సవరం రోహిత్,మన్నవ మోహన కృష్ణ, దేగల ప్రభాకర్, సింహాద్రి కనకాచారి,నిమ్మల శేషయ్య,సుఖవాసి శ్రీనివాస రావు,దామంచర్ల శ్రీనివాస్ రావు, ముత్తినేని రాజేష్,రావిపాటి సాయి కృష్ణ, దాసరి జ్యోతి,కార్పొరేటర్లు మరియు డివిజన్ అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ నియోజకవర్గంగా గురజాల తీర్చిదిద్దుతాం:యరపతినేని

- కష్టపడి పని చేసిన కార్యకర్తలను ఆర్థికంగా బలపరుస్తాం
- చారిత్రాత్మక విజయం అందించిన ప్రజలు
- అహంకారంతో కాకుండా బాధ్యతగా పనిచేస్తాం
- పదివేల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం:గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు





67

గురజాల, దాచేపల్లి మేజర్ న్యూస్ : రాబోయే ఐదేళ్లు గురజాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా గురజాల ను తీర్చిదిద్దుతామని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. దాచేపల్లి పట్టణంలోని ఆర్ అండ్‌బి బంగ్లాలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ప్రభుత్వ వ్యతిరేకతను ఓటు రూపంలో వేసి చారిత్రాత్మకైనా తీర్పు ఇచ్చారని... రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా 164 సీట్లలో కూటమి నేతలకు భారీ విజయం సాధించారని, 151 సీట్లు వచ్చాయని అహంకారంతో విర్రవీగితే ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో చూసామని, ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా భావిస్తూ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

గురజాల నియోజకవర్గంలో జంగా కృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఇంత భారీ మెజార్టీ వచ్చేందుకు కృషి చేసిన వారందరినీ రాబోయే రోజుల్లో గుర్తుంచుకొని తగిన గౌరవం ఇస్తామని, కష్టపడిన కార్యకర్తలు అందరిని ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకువచ్చి ఉన్నత స్థానాల్లో కూర్చో పెడతామని తెలిపారు. గురజాల నియోజకవర్గం నుండి 30 ఏళ్లుగా ఏడుసార్లు పోటీ చేసి నాలుగు సార్లు విజయం సాధించానాని, పల్నాడు ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. త్వరలో ప్రమాణ స్వీకారం అయిపోయిన తరువాత అన్ని గ్రామాలకు సంబంధించి సమస్యలపై రివ్యూ మీటింగ్ పెట్టి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గురజాల నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పదివేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ప్రతి ఒక్కరిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. రాక్షస పాలన అంతమొందిం చినందుకు ప్రజలు సంతోషంగా ఉన్నారని, వారి సంతోషాన్ని ఎప్పుడూ అదే విధంగా ఉండేలా పనిచేస్తామన్నారు. గురజాల నియో జకవర్గంలో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా నని సవాలు విసిరిన కాసు మాట మీద నిలబడాలని అన్నారు.

# నియోజకవర్గంలో సమస్యలు లేకుండా చేయడమే నా ధ్యేయం:చదలవాడ

నరసరావుపేట మేజర్ న్యూస్: నియోజకవర్గంలో సమస్య అనే మాట కూడా వినిపించ కుండా చేయడమే ప్రధాన కర్తవ్యమని నరసరావుపేట ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవింద బాబు అన్నారు.ఈ మేరకు మునిసిపల్ గెస్ట్‌హౌస్‌లో మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఎమ్మార్వో, మైనింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.పట్టణంలోని డంపింగ్ యార్డు పై ప్రజల నుండి అనేకమైన ఫిర్యాదులొస్తున్నాయని,పది రోజుల్లో సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు సూచించారు.ప్రైవేటు ల్యాండ్ అయినా సరే తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.అదే సమయంలో తాగునీరు ఒక్క పూట మాత్రమే ఇస్తుండడంతో..ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.రెండు పూటలా తాగునీరు ఇచ్చేలా చొరవ చూపాలన్నారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు లేక చీకట్లు అలముకున్నాయని,అన్ని ప్రాంతాల్లో కూడా లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లను వీలైనంత త్వరగా మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.శానిటేషన్ సమస్యనూ పరిష్కరించాలన్నారు.నియోజకవర్గంలో మట్టి మాఫియాను సమూలంగా



నిర్మూలించేందుకు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఒక విజన్‌తో పని చేస్తున్నానని,అభివృద్ధిలో నియోజకవర్గాన్ని రాష్ట్రంతో పోటీ పడేలా చేయడమే తన లక్ష్యం అన్నారు.ప్రతి నెల ఏదో ఒక రోజు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిద్దామని,ప్రతి అధికారి కూడా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించి చూపించాల్సిన బాధ్యత మన పై ఉందని అధికారులకు తెలిపారు.గత ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని దోచుకోవడం పై పెట్టిన శ్రద్ధ అభివృద్ధి పై కనీసం కూడా పెట్టలేదన్నారు.నియోజకవర్గంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తీరుతానన్నారు.

# పండుగను తలపించిన యరపతినేని విజయోత్సవ ర్యాలీ

**గజమాలలు, మంగళహారతులతో ఘనస్వాగతం:శ్రీన్నకు బ్రహ్మారథం**

**పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పోతాం**

**భారీగా హాజరైన కూటమి నేతలు, కార్యకర్తలు మహిళలు**





గురజాల, మేజర్‌న్యూస్: గురజాల గడ్డపై భారీ మెజారిటీతో విజయం సాధించి మొట్టమొదటిసారిగా గురజాలకు గురజాలకు వస్తున్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకి కూటమి నేతలు బ్రహ్మారథం పట్టారు. వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా మంగళవారం యరపతినేనికి ఘన స్వాగతం పలికారు. మహిళలు వీరతులకం దిద్దుతూ, గుమ్మడికాయలు తిప్పి అభిమానం చాటుకున్నారు. భారీ గజమాలలు, ఫ్లెక్సీలు, పసుపు జెండాలను రహదారులు నింపేశారు. డీజే చప్పు లు, బాణసంచా కాల్పులతో మోత మోగించారు. ప్రజల ఆప్యాయత, ఆదరాభిమానాలకు యరపతినేని మురిసి పోయారు. ఈకార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, పులుకూరి కాంతారావు, జనసేనపార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు, తెలుగుదేశం పార్టీ గురజాల టౌన్



అధ్యక్షులు అడపా శ్రీనివాసరావు, తెలుగుదేశం మండల పార్టీ కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా కార్యదర్శి బడిదల శ్రీను, జనసేన గురజాల మండల పార్టీ కన్వీనర్ ఉప్పిడి నరసింహారావు, బిజెపి మండల పార్టీ కన్వీనర్ డీకొండ రాధాకృష్ణ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గురజాల మండలం లోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, మహిళలు భారీ సంఖ్యలో పాలొన్నారు.